**6. సి.జిహెచ్.ఎస్ పథకంలో మాదిరిగా కవరేజి లిమిట్ దానంతట అదే పెరుగుతుందా?**

కవరేజి రూ. 3 లక్షలుకే పరిమితం అయింది. లబ్దిదారులు ఆర్థిక కవరేజి మించి వైద్యం పొందాలనుకుంటే వైద్యం నిరాకరించబడదు.

**7. దీర్ఘకాలిక రోగాలతో బాధపడే రోగులకు ఓ.పి విధానంలో క్రమం తప్పకుండా మందులు ఏవిధంగా అందచేస్తారు. ప్రస్తుతం సెక్రటేరియట్ ఉద్యోగులు అక్కడి డిసెపెన్సరీలో మందులు తీసుకుంటున్నారా?**

నెట్‌వర్క్ ఆసుపత్రి ద్వారా డయాబెటిక్ (మధుమేహం) వంటి వ్యాధులకు ఓ.పి ట్రీట్‌మెంట్ ఇవ్వబడును. నమోదయిన ఆసుపత్రి నుండి రోగి మందులు తీసుకోవలసి ఉంటుంది.

**8. ప్రస్తుతం ఆరోగ్య శ్రీ మార్గదర్శకాల ద్వారా సాధారణంగా వచ్చే 133 చికిత్స విధానాలను రిజర్వ్‌డ్ జాబితాలో ఉంచి వైద్యం అందించడం ప్రభుత్వ ఆసుపత్రులకే పరిమితం చేయడం జరిగింది ఇ.హెచ్.ఎ ఫ్ పథకం క్రిందయితే విధానాన్ని కొనసాగిస్తారా?**

లేదు. ఆరోగ్య శ్రీ పథకం వీరే రిజర్వుడు జాబితా కలిగి ఉంది ఇ.హెచ్. ఎఫ్. కింద అటువంటి రిజర్వుడు జాబితాను ప్రభుత్వం నిర్ణయం తర్వాత ప్రకటించడం జరుగుతుంది.

**9. హైడ్రోసిల్, హెర్నియా, రిపేర్, కాటరాక్ట్ సర్జరీ సాధారణ జ్వరం, శ్వాసకోస వ్యాధులు డయేరియా మొద లైన, చికిత్స విధానాలు ప్రస్తుతం ఆరోగ్య శ్రీ పథకం క్రింద కవర్ చేయబడటం లేదు ఇ.హెచ్.ఎఫ్. పథకం వీటి చికిత్స విధానాలు కవర్ చేస్తారా?**

ఆరోగ్య శ్రీ పథకంలో 933 చికిత్స విధానాలు కవర్ అయినాయి ఇ.హెచ్.ఎఫ్. క్రింద 2 వేలు చికిత్స విధానాలు కవర్ చేసే ప్రతిపాదనలు న్నాయి.పైన పేర్కొన్న అన్నింటికి ఇన్‌పేమెంట్ చికిత్స కవర్ అవుతాయి. వ్యాధులుకవరేజి వివరాలు ఇ.హెచ్. ఎఫ్. వెబ్ సైటులో చూడండి.

**10. ప్రస్తుతం ఆరోగ్య భీమా సంస్థలు తర్వాత సంవత్సరాలకు ప్రీమియంలు పెంచుతున్నట్లు ఒక సంవత్సరం లో ప్రీమియం కంటే ఇ.హెచ్.ఎఫ్ క్రింద ఆ వ్యత్యాసాన్ని ఎలా పూరిస్తారు ఉద్యోగుల వైద్యానికి ఖర్చు చేసే ప్రతిపాదించిన మొత్తం కంటే విరాళం పెంచుతారా?**

విరాళానికి సంబంధించిన వివరాలు ఇంకా నిర్ణయించలేదు. ఉద్యోగి పై ఎక్కువ భారం మోపడం ప్రభుత్వ ఉద్దేశం కాదు . తక్కువ ఆర్థిక భారంతో ఉద్యోగులకు అత్యుత్తమ వైద్య సేవలందించడం ఇ.హెచ్. ఎఫ్. ఉద్దేశం

## ఆసుపత్రులు

**1. ఎన్‌రోల్‌డ్ ఆసుపత్రులు ఏవి?**

ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ నిధి పథకంలో ఒక నమోదయిన ఆసుపత్రుల నెట్‌వర్క్ ద్వారా అమలు చేయబ డుతుంది. ఎన్‌రోల్‌డ్ ఆసుపత్రుల గురించి ఇ.హెచ్.ఎఫ్. వెబ్ సైట్ సందర్శించండి.

**2. ప్రైవేట్ ఆసుపత్రులలోని ఆరోగ్య శ్రీ కార్డులే ఉద్యోగులకు కుడా వర్తింపచేస్తారా?**

ఆరోగ్య శ్రీ వార్డులు ప్రత్యేకమైనవి . వాటిని ఉద్యోగులకు, పెన్షనర్లకు వర్తింప చేయడం జరగదు. ఏపిఐఎం ఏ 1972 నిబంధనల ప్రకారం ఉద్యోగులు, పెన్షనర్లకు వార్డు సౌకర్యం కల్పిస్తారు.

**3. ఉద్యోగుల్ని కూడా నగదు చెల్లించి వైద్యం పొందే ఇతర సాధారణ రోగులతో సమానంగా పరిగణిస్తారా ?**అవును. నగదు చెల్లింపు వైద్యంపొందే ఇతర రోగులతో సమానంగా పరిగణిస్తారు.ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్‌ట్రస్ట్ ఉద్యోగు వైద్యానికిఅయ్యేనగదునుముందుగా కుదర్చుకున్నప్యాకేజిధరలఆధారంగా సంబంధించిన ఆసుపత్రులకుఎలక్ట్రానిక్‌గా బదలాయిస్తారు.

**4. ఒక ఆసుపత్రిలో చేరే రోగుల సంఖ్య పై పరిమితులున్నాయా**

లేదు. ఆసుపత్రిలో చేరే రోగుల సంఖ్య పై అటువంటి పరిమితులు ఏమి లేవు

**5. ఆరోగ్య శ్రీ పథకంలో వర్తించే ప్యాకేజి ధరలు, ఇ.హెచ్.ఎఫ్. కు వర్తిస్తాయా**

ఆరోగ్య శ్రీ పథకంలో సాధారణవార్డుల ఆధారంగాప్యాకేజి ధరలు రూపొందించడం జరిగింది. ఇ.హెచ్.ఎఫ్.లో ప్యాకే జి ధరలు ఉద్యోగికి అర్హత కలిగిన వార్డుల ఆధారంగా ఉంది. వేరు వేరుగా ఉంటాయి.